# ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలు

# కార్తీక పురాణము



Somnath




Mallikarjuna



Mahakaleshwar



Omkareshwar



Vaidyanath



Bhimashankar



Rameswaram




Nageshwar



Kashi Vishwanath



Trimbakeshwar



Kedarnath



Grishneshwar

నిత్ర®
2021
క్యాలెండర్

నిత్ర పబ్లికేషన్స్

NITHRA®

# విషయసూచిక


| విషయాలు | పేజి నెంబరు |
|---|---|
| కేదారనాథ్ | 12 |
| తుంగనాథ్ | 14 |
| రుద్రనాథ్ | 15 |
| మధ్య మహేశ్వర్ | 17 |
| కల్పనాధ్ | 18 |
| ద్వాదశ జ్యోతిర్లింగాలు | 19 |
| రామనాథస్వామి లింగం – రామేశ్వరం | 23 |
| శ్రీశైల క్షేత్రం (మల్లి కార్జున లింగం) – శ్రీశైలం | 32 |
| భీమశంకర లింగం – భీమా శంకరం | 59 |
| ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగం | 69 |
| త్రయంబకేశ్వర లింగం – (త్రయంబకేశ్వర్, నాసిక్) | 79 |
| సోమనాథ లింగం – సోమనాథ్ | 84 |
| నాగేశ్వర లింగం – దారుకావనం | 106 |
| ఓంకారేశ్వర-అమలేశ్వర లింగాలు – ఓంకారక్షేత్రం | 109 |











| | |
|---|---|
| మహాకాళ లింగం - ఉజ్జయని | 115 |
| వైద్యనాథ జ్యోతిర్లింగం - చితా భూమి (దేవఘర్) | 133 |
| విశ్వేశ్వర లింగం - వారణాశి | 142 |
| కేదార్‌నాథ్ ఆలయం | 180 |
| పంచారామాలు | 190 |
| భీమేశ్వరాలయం, ద్రాక్షారామం | 195 |
| కుమార భీమారామము | 206 |
| క్షీరారామము | 214 |
| సోమారామము | 222 |
| అమరేశ్వరుడు- అమరారామము | 227 |
| గుడిమల్లం, చిత్తూరు జిల్లా | 232 |
| శివ షోడశోపచార పూజ విధానం | 250 |
| శివ అష్టోత్తర శత నామావళి | 273 |




నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# విన్నపము

నిత్ర పబ్లికేషన్స్ తరపున మేము భక్తి, ఆంగ్ల పరిజ్ఞానం, విద్యా రంగం.. ఇలా అనేక రకములైన పుస్తకములను పి.డి.ఎఫ్. రూపంలో పాఠకులకు సరసమైన ధరలలో అందించుచున్నాము.

కానీ కొందరు పాఠకులు తాము కొనుగోలు చేసిన పి.డి.ఎఫ్. రూపంలో ఉన్న పుస్తకాలను వాట్సాప్ మొదలైన గ్రూపులలో షేర్ చేయుచున్నారు. ఈ విధంగా షేర్ చేయబడిన పి.డి.ఎఫ్. పుస్తకము కొద్ది గంటలలోనే అన్ని గ్రూపులలోకి చేరుచున్నది. దీనివలన మా పి.డి.ఎఫ్. స్టోర్‌లో ఆ పుస్తకము అమ్మకం విషయంలో తీవ్ర ప్రభావమును చూపుచున్నది.

మేము పుస్తకాల రూపకల్పనకు అత్యంత వ్యయ ప్రయాసలకు ఓర్చి విషయసేకరణకు అనేక గ్రంథములను, అంతర్జాలము శోధించి చేసిన ప్రయత్నములు ఈ విధముగా వ్యర్థమగుచున్నవి. కావున పి.డి.ఎఫ్. పుస్తకములు కొనుగోలు చేసిన పాఠకులు దయచేసి గ్రూపులలో షేర్ చేయవద్దని మా మనవి. ధన్యవాదములతో....

**- నిత్ర యాజమాన్యము**



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

# ఓమ్ గం గణపతయే నమః





నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

శివుడు హిందూ మతంలోని ప్రధాన దేవతలలో ఒకరు. "శివ" అనగా సంస్కృతంలో శుభం, సౌమ్యం అని అర్థాలున్నాయి. ఈయన త్రిమూర్తుల లో చివరివాడైన లయకారుడు. శివుడు హిందువులు పూజించే దేవుళ్లలో ప్రథముడు. శివుడు పశుపతి గాను, లింగం రూపములోను సింధు నాగరికత కాలానికే పూజలందుకున్నాడు. నేటికీ దేశమంతటా శివాలయాలే అధిక సంఖ్యలో ఉన్నాయి. వేదాలలో శివుడు రుద్రునిగా పేర్కొనబడినాడు.

శైవంలో శివుని పరమాత్మ గాను, ఆది దేవుని గాను భావిస్తారు. అయితే స్మార్తం వంటి ఇతర హిందూ శాఖలలో దేవుని యొక్క అనేక రూపాలలో ఒకని గా పూజిస్తారు. వైష్ణవంలో శివుని విష్ణువు యొక్క రూపముగా భావిస్తారు. శివుని ప్రత్యేకంగా ఆరాధించే హిందూ మతస్థులను శైవులంటారు. శైవం, వైష్ణవం, శాక్తేయం హిందూ మతంలోని మూడు ముఖ్యమైన సంప్రదాయాలు. వినాయకుడు, కుమార స్వామి, అశోక సుందరి, జ్యోతి, మానసలు పార్వతీ పరమేశ్వరుల బిడ్డలు.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

శివుడు ఆద్యంతాలు లేని వాడు, అతిశయించువాడు (ఎక్కడి నుండైనా, ఎక్కడికైనా, ఏ కాలం నుండైనా, ఏ కాలానికైనా అవలీలగా పయనించువాడు), రూపాతీతుడు. అందుకే శివుడిని ఈ విధంగా స్తోత్రం చేస్తారు.

వందే శంభుముమాపతిం సురగురుం వందే జగత్కారణమ్
వందే పన్నగ భూషణం శశిధరం వందే పశూనాం పతిమ్
వందే సూర్య శశాంక వహ్ని నయనం వందే ముకుంద ప్రియమ్
వందే భక్త జనాశ్రయం చ వరదం వందే శివం శంకరమ్

ఆది శంకరాచార్యుల వారి ప్రకారం శివ అనగా కల్మషము లేని వాడు. అంటే ప్రకృతి యొక్క (సత్వ, తమో, రజో) గుణాలేవీ అంటనివాడు. అందుచేత శివ నామ స్మరణం తోనే సకల జనులని పరిశుద్ధము చేయువాడు. స్వామి చిన్మయానందుల వారి ప్రకారం శివుడు అనగా అనంత పరిశుద్ధుడు, ఏ గుణములు అతడిని కళంకితుడి ని చేయలేని వాడు.



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

శివుడు జనన మరణాలుకు అతీతుడు. కాలాతీతుడు అనగా కాలమునకు వశము కాని వాడు. అందుకే సదాశివుడు అంటాము. అంతయు శివుడే అందుకే అందరు దేవతలు శివారాధకులే. విష్ణువు, బ్రహ్మ, ఇతర దేవతలు సదా శివలింగారాధన చేస్తుంటారు. పరమశివుడు అనగా అంతటా ఉండేవాడు. శివుడు ఎంతవరకు విస్తరించాడో కనుగొనటం అసంభవం. అది విష్ణువు, బ్రహ్మలకు కూడా అసంభవం. అందుకే పరమశివుడు అంటారు.

మరొక ఇతిహాసములో.. "బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులగు త్రిమూర్తులకు జన్మనిచ్చింది ఆదిపరాశక్తి అగు శ్రీ రాజరాజేశ్వరీదేవి. అప్పుడు రాజరాజేశ్వరీ దేవికి మూడవ నేత్రం ఉండేది. అనంతరం, తనను ఈ ముగ్గురి లో ఎవరో ఒకరు వివాహమాడవలసింది గా కోరింది. మొదట ముగ్గురూ నిరాకరించారు. ఆమె నచ్చచెప్పిన పిమ్మట, శివుడు తనని వివాహమాడేందుకు అంగీకరించి, ఒక షరతు పెట్టాడు. అది, తనను (ఆది పరాశక్తిని) వివాహమాడిన అనంతరం మూడవ నేత్రం శివుని కి ఇవ్వాలి. అందుకు ఆ దేవత అంగీకరించి,



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

వివాహానంతరం శివుని కి మూడవ నేత్రమును ఇచ్చింది. అప్పుడు శివుడు ఆ మూడవ నేత్రముతో ఆ దేవతను భస్మం చేసి, ఆ భస్మరాశిని మూడు భాగాలుగా విభజించి, లక్ష్మి, సరస్వతి, పార్వతీ లను సృష్టించాడు." అని ఉంది.

పరమ శివుని ఆకృతిలో ఒక్కొక్క దానికి ఒక్కొక్క అర్ధం ఉంది. శివుని త్రిశూలం సత్వ, రజ, తమో గుణాలకు ప్రతిరూపాలు. ఢమరుకం శబ్ద బ్రహ్మ స్వరూపం. అతని శిరస్సును అలంకరించిన చంద్రవంక మనో నిగ్రహానికి, గంగాదేవి శాశ్వతత్వానికి ప్రతీక. అతని దేహంపై గల సర్పాలు భగవంతుని జీవాత్మలు గాను, ధరించిన పులి చర్మం అహంకారాన్ని త్యజించమని, ఆసనంపైన పులి చర్మం కోరికలకు దూరంగా ఉండమని, భస్మం పరిశుద్ధత నూ సూచిస్తాయి. ఆయన పట్టుకున్న జింక నాలుగు కాళ్ళు చతుర్వేదాలకు, నందీశ్వరుడు సత్సంగత్వానికి, నంది ధర్మదేవతకు, మూడవ నేత్రం జ్ఞానానికి సూచిక.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

శివుడు కేవలం రుద్ర స్వరూపమే కాక ప్రేమ స్వరూపుడు కూడా. శివుణ్ణి, అతని కుటుంబాన్ని మనం రెండు విధాలుగా దర్శించవచ్చును. అవి రుద్ర స్వరూపము గా ఐతే శివుడు, మహంకాళి, వీరభద్రుడు, కాలభైరవుడు, ఉగ్ర గణపతి, పిశాచ గణాలుగా దర్శనం ఇస్తే శాంత స్వభావుని గా ఉన్నప్పుడు పరమేశ్వరుడు, పార్వతీ దేవి, కుమారస్వామి, వినాయకుడు, నందీశ్వరుడు, గురునాథ స్వామి, వేద వేదాంగ భూషణులు మనకు కనిపిస్తారు. ఇలా మనం జాగ్రత్తగా పరిశీలిస్తే మహా దేవుణ్ణి రెండు రూపాలలో గమనిస్తాము.








దక్షిణామూర్తి పరమ శివుని జ్ఞాన గురువు అవతారం. ఇతర గురువులు మాటలతో శిష్యులకు బోధిస్తారు. కానీ దక్షిణామూర్తి మౌనంగానే ఉండి శిష్యులకు కలిగే సందేహాలు నివారిస్తాడు.

## ప్రముఖ శివ దేవాలయాలు

శివుని లింగ రూపములోను, మానవ ప్రతి రూపంలోనూ పూజించవచ్చని ఆగమ శాస్త్రాలవల్ల తెలుస్తున్నది. శివుని ప్రతిమలలో స్థాన మూర్తి గాను, ఆసీన మూర్తి గానూ ఉంటాడు. కానీ శయన రూపంలో శివుని ప్రతిమలు లేవు. మొత్తం 45 రకాలుగా శివ ప్రతిమలు ప్రతిష్ఠించ వచ్చని ఆగమ శాస్త్రాలు తెలుపుతున్నాయి. శివుడు ప్రతిమగా పూజింపబడు చున్నప్పటికీ ఎక్కువగా లింగ



నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

రూపములోనే ప్రతిష్ఠింపబడు చున్నాడు. శివలింగాలు నాలుగు రకాలు. అవి దైవికాలు, ఆర్షకాలు, బాణలింగాలు, మానుషాలు.


## పంచ కేదారాలు

కురుక్షేత్ర యుద్ధం ముగిసిన తరువాత పాండవులు బ్రహ్మ హత్యా పాతకం, దాయాదులను చంపిన పాపం పోగొట్టు కోవడానికి శివ దర్శనానికి వెళ్ళారు. వారికి దర్శనం ఇవ్వడానికి ఇష్ట పడని ఈశ్వరుడు కాశీ విడిచి నంది రూపం ధరించి ఉత్తర దిశగా పయన మయ్యాడు. పాండవులు పట్టు వదలక వెంబడించగా గుప్త కాశీ ప్రాంతంలో నంది రూపంలో కనిపించిన ఈశ్వరుని పట్టుకోవడానికి భీమసేనుడు ప్రయత్నించగా ఈశ్వరుడు మాయమయ్యాడు. అప్పుడు ఈశ్వరుని శరీర భాగాలు ఐదు చోట్ల ప్రతిష్ఠితమై అవి పుణ్య క్షేత్రాలుగా భాసిల్లాయి. శివ పురాణంలో వర్ణించబడిన పంచ కేదారాలను పంచారామాలని పిలుస్తుంటారు. అవి వరసగా కేదారినాథ్, తుంగ నాథ్, రుద్ర నాథ్, మధ్య మహేశ్వర్, కల్పేశ్వర్. నేపాల్ లోని ఘోరక్



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించదలిచినవారు ఈ క్యూఆర్ కోడను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

నాథ్ తెగ వారు పంచకేదార యాత్రకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. భారతీయులూ ఈ యాత్రకు ప్రాధాన్యత ఇస్తారు. ఖాట్మండు లోని పశుపతి నాథ్ ఆలయ నిర్మాణానికి ఈ పాంచ కేదారాల నిర్మాణాని కి పోలికలు ఉంటాయి.



## కేదారినాథ్

కేదార్‌నాథ్ మందిర్ అనేది శివుడికి అంకితం చేయబడిన హిందూ దేవాలయం (పుణ్యక్షేత్రం). మందాకిని నదికి సమీపంలో గర్వాల్ హిమాలయ శ్రేణిలో ఉన్న కేదార్ నాథ్ భారత దేశం లోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఉంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల కారణంగా, ఈ ఆలయం ఏప్రిల్ (అక్షయ తృతీయ), నవంబరు (కార్తీక



నిత్ర 2021 క్యాలెండర్
నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

పూర్ణిమ, శరదృతువు పౌర్ణమి) మధ్య మాత్రమే సాధారణ ప్రజలకు తెరిచి ఉంటుంది. శీతాకాలంలో కేదార్‌నాథ్ ఆలయం నుండి దేవతా విగ్రహాన్ని క్రిందికి తీసుకువచ్చి ఉక్రిమత్ ప్రదేశంలో తదుపరి ఆరు నెలల వరకు పూజలు నిర్వహిస్తారు.

పాండవులకు అందకుండా పారి పోయిన శివుని మూపుర భాగం ఉన్న చోటు. ఇందుకు నిదర్శనంగా ఇక్కడి లింగం ఎనిమిది గజముల పొడవు, నాలుగు గజముల ఎత్తు, నాలుగు గజముల వెడల్పు ఉంటుంది. ఇక్కడి లింగం త్రిభుజాకారం లో ఉంటుంది. పాండవులు తమ అంతిమ దశలో స్వర్గారోహణ ఇక్కడ నుండి ప్రారంభించారు. ఆదిశంకరాచార్యులు మోక్షం పొందిన క్షేత్రం ఇదే. ఈ ఆలయం సముద్ర మట్టానికి 11,758 అడుగుల ఎత్తులో ఉంటుంది. హృషీకేశ్ వరకు రైలు మార్గం ఉంటుంది. అక్కడి నుండి దాదాపు 250 కిలోమీటర్ల దూరం రోడ్డు మార్గంలో ప్రయాణించి గౌరీ కుండ్ చేరుకుని అక్కడి నుండి శిఖరానికి 14 మైళ్ళ దూరం కాలి నడకన



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్ ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును. యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

చేరాలి. కానీ భక్తులు అనేక మంది డోలీలు, గుర్రాలపై ప్రయాణించి ఆలయం చేరుకుంటారు.

సోన ప్రయాగకి దగ్గరలోని ఫటా అనే గ్రామం నుంచి కేదార్నాథ్ ఆలయం సమీపానికి హెలీకాప్టర్ సదుపాయం అందుబాటులో ఉంది.



తుంగనాధ్

పంచ కేదారాల లో రెండవది తుంగనాధ్. శివుని చేతులు లింగ రూపంలో వెలసిన క్షేత్రం ఇది. ఇది సముద్ర మట్టానికి 12,000 అడుగుల ఎత్తులో ఉంటుంది కేదారాని కంటే ఎత్తైన ప్రదేశం. తుంగ



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

నాధుడంటే శిఖరాలకు అధిపతి అని అర్ధం. ఈ ఆలయంలోని లింగం ఒక అడుగు ఎత్తున చేతులను పోలి ఉంటుంది. స్వల్పంగా ఎడమ వైపు వాలి ఉంటుంది. గర్భగుడిలో శివునితో వ్యాస, గణపతి అష్టధాతు విగ్రహాలు ఉంటాయి. ప్రమధ గణాల విగ్రహాలు ఉంటాయి. పాండవుల చిత్రాలు గోడలో చెక్కి ఉంటాయి. ఆలయానికి కుడి వైపున పార్వతీ దేవి ఆలయం ఉంటుంది. వేరొక వైపున ఐదు ఆలయాలు ఉంటాయి. అవి పంచకేదారాల నమూనాలు. ఈ ఆలయాన్ని అర్జునుడు నిర్మించారని స్థల పురాణం చెప్తుంది. శీతా కాలంలో ఉత్సవ విగ్రహాలను మక్కు మఠానికి తరలించి పూజలు నిర్వహిస్తారు.

## రుద్రనాధ్

పంచ కేదారాలలో మూడవది రుద్రనాధ్. నంది రూపంలో ఉన్న శివుని ముఖ భాగం వెలసిన చోటు ఇదే. అర మోడ్పు కన్నులతో భువన మోహనంగా ముఖ లింగ రూపంలో ఉండే స్వామిని నీలకంఠ్ మహాదేవ్ అని భక్తులు పిలుస్తారు. తెల్ల వారు ఝామున అభిషేక



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

వేళలో స్వామి వెండి తొడుగు తొలగిస్తారు. నిజ రూప దర్శనానికి భక్తులు ప్రాధాన్యత ఇస్తారు. ఈ ఆలయం సముద్ర మట్టానికి 7,500 అడుగుల ఎత్తులో ఉంటుంది ఈ ఆలయానికి వెనుక భాగంలో వైతరణీ నది ప్రవహిస్తుంటుంది.



ఇక్కడకు వచ్చే భక్తులు తమ పూర్వీకులకు మోక్షం ప్రసాదించమని వేడుకుంటారు. ఈ ఆలయానికి సమీప గ్రామం గోపేశ్వర్. గోపేశ్వర్ నుండి 24 మైళ్ళు క్లిష్టమైన కొండ దారిలో కాలి నడకన ప్రయాణించి ఆలయానికి చేరాలి కనుక పంచ కేదారాల లో ఇది చాలా కష్టతరమైనది గా భావిస్తారు. శీతాకాలంలో ఇక్కడి విగ్రహాలను గోపేశ్వర్కు తరలించి అక్కడ పూజలు నిర్వహిస్తారు.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.



మధ్య మహేశ్వర్

పంచ కేదారాలలో నాలుగవ ది మధ్య మహేశ్వర్. విశ్వనాధుని నాభి భాగం లింగంగా వెలసిన క్షేత్రం. నంది రూపంలో ఉన్న ఈశ్వరుని భీమసేనుడు పట్టుకున్న గుప్త కాశీకి 24 మైళ్ళ దూరంలో ఉన్న ఈ క్షేత్రం ఎత్తు సముద్ర మట్టానికి 11,470 అడుగులు.

ఈ ఆలయానికి ఎడమ వైపున రెండు చిన్న ఆలయాలు ఉన్నాయి ఒకటి పార్వతీదేవి ది, ఒకటి అర్ధనారీశ్వరుని ది. ఈ మూడు ఆలయాలను భీమసేనుడు నిర్మించాడని చెప్తారు. ఆలయానికి కుడి వైపున చలువ రాతి తో నిర్మించిన సరస్వతీ దేవి ఆలయం ఉంటుంది. శీతా కాలంలో ఇక్కడి విగ్రహాలను యూకీ మఠానికి తరలించి అక్కడ పూజలు నిర్వహిస్తారు.



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

## కల్పనాధ్

పంచ కేదారాల లో చివరిది కల్పనాధ్. ఈ ఆలయం సముద్ర మట్టానికి 7,400 అడుగుల ఎత్తులో ఉంటుంది. హృషీకేశ్ బద్రీనాధ్ రోడ్డు మార్గంలో 12 కిలోమీటర్లు ప్రయాణించి ఈ ఆలయం చేరుకోవచ్చు. శివుని ఝటా ఝూటం ఇక్కడ లింగ రూపంలో వెలసిందని స్థల పురాణం చెప్తుంది. ఈ ఆలయంలో సంవత్సరమంతా పూజలు నిర్వహిస్తారు. కొండలపై దట్టమైన అడవుల మధ్య చిన్న గుహలో వెలసిన ఈ స్వామిని ఝటేశ్వర్ అని భక్తులు పిలుస్తారు. అత్రి, అనసూయల పుత్రుడైన దుర్వాస మహర్షి ఈ ఆలయప్రాంగణం లో ఉన్న కల్ప వృక్షం కింద తపస్సు చేసి శివుని నుండి అనేక వరాలు పొందాడని ప్రతీతి.



శైవులు శివున్ని మూర్తి రూపంలో, లింగ రూపం లోనూ పూజిస్తారు. కానీ లింగ రూపమే అందులో ప్రధానమైంది గా భావిస్తారు. ప్రతి లింగంలో శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుంటుందని శైవుల నమ్మకం. అయితే వీటిలో




నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ద్వాదశ జ్యోతిర్లింగాలు అని పిలువబడే పన్నెండు లింగాలు అత్యంత ముఖ్యమైనవిగా అనాది నుండి భావిస్తున్నారు.... అవి

## ద్వాదశ జ్యోతిర్లింగాలు

## జ్యోతిర్లింగం

శివ పురాణం ప్రకారం పూర్వం బ్రహ్మ విష్ణువులు, తమలో తాము "నేను గొప్ప అంటే నేను గొప్ప" అని వాదించుకున్నారు. ఈ వాదు లాట కాస్త వివాదం గా మారింది. దాంతో పరమేశ్వరుడే స్వయంగా రంగంలోకి దిగాలను కొన్నాడు.





నిత్య 2021 క్యాలెండర్
నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

ఈశ్వర సంకల్పంతో ఒక పెద్ద జ్యోతిర్లింగం బ్రహ్మ విష్ణువుల మధ్య వెలసింది. బ్రహ్మ విష్ణువులు ఇద్దరు లింగాన్ని సమీపించారు. అప్పటి వరకు వారి మధ్య ఉన్న ఆధిపత్య పోరు తాత్కాలికం గా సద్దు మణిగింది. ఆ మహా లింగం మొదలు, తుది తెలుసుకోవాలన్న ఆసక్తి వారిద్దరికీ కలిగింది. బ్రహ్మ హంసరూపం ధరించి లింగం అగ్ర భాగాన్ని చూడడానికి, విష్ణువు వరాహ రూపము లో ఆదిని కనుక్కోవడానికి బయలుదేరారు. బ్రహ్మకు ఎంతకు లింగం అగ్ర భాగం కాని మొదలు కాని కనిపించలేదు. ఇంతలో లింగం పక్క నుంచి ఒక కేతక పుష్పం (మొగలి పువ్వు) జారి కిందకు రావడం చూసి బ్రహ్మ దాన్ని ఆపి తనకు, బ్రహ్మకు, విష్ణువుకు నడుమ జరిగిన వాదాన్ని వివరించి, సహాయం చేయమని అడిగాడు. ఆవు కనపడితే అదే విధంగా చెప్పి, ఆ లింగం అగ్ర భాగాన్ని చూసినట్లు గా, విష్ణువుతో చెప్పేటప్పుడు అది నిజమేనని సాక్ష్యం ఇమ్మని ప్రాధేయపడ్డాడు. సాక్షాత్తు సృష్టి కర్తయే తనని బ్రతిమాలే సరికి కాదనలేక సరేనంటాను. రెండు, కిందకు దిగి వచ్చే సరికి విష్ణువు తాను ఆ లింగం మొదలు



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

చూడలేక పోయాను అని ఒప్పుకున్నాడు. బ్రహ్మ తాను లింగం అగ్ర భాగాన్ని చూసానని, కావాలంటే మొగలి పువ్వును అడగమని చెప్పాడు.. అవును, నిజమే అంది మొగలి పువ్వు, బ్రహ్మ దేవుడి మాటను కాదనలేక అయన లింగం అగ్ర భాగాన్ని చూసాడని ఆవు తలతో చెబుతుంది కాని, అసత్యం చెప్పడానికి ఇష్టం లేక తోకతో చూడలేదని చెబుతుంది. బ్రహ్మ దేవుడి అసత్య ప్రచారాన్ని చూడ లేక ఈశ్వరుడు ప్రత్యక్షమయ్యాడు. బ్రహ్మ దేవుడు అబద్దం చెప్పిన కారణం భూలోకంలో ఎచ్చటా పూజలు అందుకోడానికి అర్హత లేకుండా శాపం యిచ్చాడు. విష్ణువుకు ప్రజలు నిరంతరం కొలిచేటట్లు వరమొసగాడు. శివుడు యేర్పరచిన "జ్యోతిర్లింగం" అనంతమైనది. దాని నుండి వెలువడిన కిరణాలు పడిన ప్రదేశాలు ద్వాదశ జ్యోతిర్లింగాలైనాయి. సాధారణంగా జ్యోతిర్లింగాలు 64 కానీ వాటిలో 12 మాత్రం అత్యంత ప్రసిద్ధమైనవి గా భావింపబడతాయ. ఈ పన్నెండు జ్యోతిర్లింగాలలో ప్రతీదీ అచ్చట గల ప్రధాన దైవం పేరుతోనే ఉంటాయి. ప్రతీదీ ప్రత్యేకతను సంతరించుకుంటాయి. ఈ



నిత్య 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

జ్యోతిర్లింగాలన్నింటి లో ప్రధాన దైవం "లింగము". ఇది అనంతమైన జ్యోతిర్లింగ స్తంభంగా భావింప బడుతుంది. ఇది అనంతమైన శివ తత్వానికి నిదర్శనం. ఈ జ్యోతిర్లింగాలు గుజరాత్ లోని సోమనాథుడు, శ్రీశైలం లోని మల్లిఖార్జునుడు, ఉజ్జయిని లోని మహా కాళేశ్వరుడు, మధ్యప్రదేశ్ లోని ఓంకారేశ్వరుడు, హిమాలయాలలోని కేదారినాథుడు, మహారాష్ట్ర లోని భీమ శంకరుడు, వారణాశి లోని కాశీ విశ్వనాథుడు, మహారాష్ట్రలోని త్రయంబకేశ్వరుడు, డియోగర్ లోని వైద్యనాథుడు, ద్వారక లోని నాగేశ్వరుడు, తమిళనాడులోని రామేశ్వరుడు, ఔరంగాబాద్ లోని గ్రీష్మేశ్వరుడు.



నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

## రామేశ్వరము

రామేశ్వరము, తమిళనాడు - శ్రీరాముడు పరమ శివుని అర్చించిన స్థలము - కాశీ గంగా జలమును రామేశ్వరమునకు తెచ్చి అర్చించిన తరువాత, మరల రామేశ్వరము లోని ఇసుకను కాశీలో కలుపుట సంప్రదాయము. ఇక్కడ అమ్మవారు పర్వత వర్ధినీ దేవి.



రామనాథ స్వామి దేవాలయం భారత దేశంలోని తమిళనాడుకు చెందిన రామేశ్వరం ద్వీపంలో ఉన్న ప్రసిద్ధ హిందూ శైవ క్షేత్రం. ఇది 275 పాడల్ పేత్ర స్థలములలో ఒకటి. దీనిని ప్రసిద్ధ భక్తులైన



నిత్య 2021 క్యాలెండర్ నిత్య తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయములు గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.

"నాయనార్లు", అప్పార్లు, సుందరార్లు, తిరుగ్నాన సంబందార్లు తమ కీర్తనలతో ఆ దేవాలయ మహిమలను కీర్తించారు. ఈ దేవాలయం 12 వ శతాబ్దంలో పాండ్య రాజ్యంలో విస్తరింపబడింది. ఈ దేవాలయ ముఖ్య విగ్రహాలు జపాన్ రాజ్యానికి చెందిన జయవీర చింకైరియన్, ఆయన తర్వాత వారైన గుణవీర చింకైయన్ లచే పునరుద్ధరింపబడింది. ఈ దేవాలయం రామేశ్వరం అనే ద్వీప పట్టణంలో ఉంది. ఇది శైవులకు, వైష్ణవులకు, స్మార్థులకు ప్రసిద్ధ క్షేత్రంగా భాసిల్లినది. ఈ దేవాలయం 12 జ్యోతిర్లింగాల లో ఒకటి. ఈ దేవాలయంలో శివుడు "జ్యోతిర్లింగం"గా కొలువబడుతున్నాడు. "జ్యోతిర్లింగం" అనగా దీప స్తంభం అని అర్థం.

ఇతిహాసాల ప్రకారం రామాయణంలో రాముడు విష్ణువు యొక్క ఏడవ అవతారం. రామేశ్వరంలో శ్రీ రాముడు సేతువు నిర్మించి లంకాధినేతైన రావణాసురుడు పరిపాలించిన లంకకు చేరాడు. ఇక్కడ రాముడు నిర్మించిన సేతువుని రామ సేతువు అని పిలుస్తారు.



నిత్ర 2021 క్యాలెండర్ నిత్ర తెలుగు క్యాలెండర్
ప్రతిరోజూ ఆ రోజు విశేషాలతో నోటిఫికేషన్లు మొదలైన మరెన్నో విషయముల గురించి తెలుగులో మీకు ఈ యాప్‌లో లభించును.
యాప్‌ను ఉపయోగించవలసినవారు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి. లేదా bit.ly/telugucalendar2020 ని ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోగలరు.